# రాజ్యము యొక్క విలువ

## The Worth of the Kingdom

**పాఠ్యోద్దేశము** : శ్రేష్టమైన జీవితము యొక్క విలువ మరియు ప్రధాన గురిగా ఇతర తాత్కాలిక ప్రయత్నాలను అదెలా తిరిగి నింపుతుందో సూచించుట.

**లేఖన భాగము** : మత్తయి 13:44-46.

### ఉపమానము చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

ముందు పాఠము యొక్క నైసర్గిక మరియు చారిత్రక కూర్పు ఈ పాఠమునకు కూడా వర్తించును. ఇది ఉపమానాలంకారము లేదా ''పోలిక'' (వలె) లాంటి ఉపమానము. అసలైన ఉపమానము అని మనము పిలచు దానియందు మనము కనుగొనునట్టుగా ఇది ఒక కథను కలిగివుండదు అందుచేత మనము "బంధించు" దానిని గూర్చి (hook) చూడరాదు.

**ఉద్దేశము** : రెండవ పాఠము కొరకై ఎంపిక చేయబడిన యేసు లక్ష్యము మరియు ఈ రెండు ఉపమానముల యందలి యేసు లక్ష్యము ఒక్కటై యున్నది.

### ఉపోద్ఘాతము

నీవు పౌరుడైయున్న రాజ్యము ఎంతవిలువైనదని నీవు భావించుచున్నావు? ఇది ఒక కష్టమైన ప్రశ్న, అవును, కాని సమాధానము కలదు. అచేతనముగా మనము దాని యొక్క విలువను నిర్ణయించితిమి. మన దేశము, రాష్ట్రము లేదా జిల్లా మనలో ప్రతి ఒక్కరికి భిన్నమైన విలువనిచ్చును. మన కోరికలు ఎన్ని తృప్తి పరచబడుచున్నవో లేదా కనీసము అది తృప్తిపరచునని మనము అనుకొనుచున్న వాటిని తృప్తిపరచుచున్నదో దానికి సంబంధించి మన యొక్క విలువ యేర్పరచబడును. భిన్నమైన ప్రజలు, విభిన్నమైన స్థాయిలు గల జీవితమును వెదకుచుందురు. మనలక్ష్యముల యొక్క నిష్పత్తియందు మరియు ఈ లక్ష్యములు సాధించుటలో ఈ దేశము మనకు ఎంత బాగుగా తోడ్పడునో అను వాటిపై మన దేశముపై మనము ఉంచు విలువ ఆధారపడి యుండును. మన దేశముపై మనము వుంచు విలువ దాని యొక్క పౌరులుగా మనము ఎంత సంతోషమును పొందుచున్నామో, లేదా పొందెదమను ఆశను కలిగి యున్నామో దానిని బట్టి వుండును. మనము కొన్ని దేశములపై బహు కొద్ది విలువ నిత్తుము, ఎందు చేతననగా అక్కడి వ్యవస్థ క్రింద మనము సంతోషముగా జీవింతు మని భావించము గనుకనే.

అదే విధముగా మానవాళిచే దేవుని రాజ్యము యొక్క విలువ లెక్కించబడును. అనేకులు దానిపై ఎటువంటి విలువను వుంచరు, ఎందుచేతననగా దేవుని రాజ్యము ఇచ్చుచున్న శ్రేష్టమైన జీవితము వారియొక్క లక్ష్యము కాదు గనుక. రెండు సంగతుల మీద ఆధారపడి ఇతరులు విలువకు సంబంధించిన అనేక సంగతులను కలిగి యుందురు. మొదటిది, జీవితము నుండి వారు ఎంత ఆశించుచున్నారు మరియు రెండవది వారు ఊహించుచున్న కోరికలు ఎన్ని దేవుని రాజ్యముచే నెరవేర్చబడుచున్నవి.

### పాఠము

మన పాఠము యొక్క ముఖ్య భాగమునందలి రెండు ఉపమానములు విభిన్నమైన రెండు పరిస్థితులను మనముందుంచుచున్నవి. ఒక వ్యక్తి యాదృచ్ఛికముగా ఒక రాజ్యమును కనుగొనెను, అతడు తను ఆశించుచున్న జీవితమునకు సమాధానము అందువున్నదని వెనువెంటనే గుర్తించెను. అతడు ఉన్నతమైన జీవితమునకు సంబంధించి రాజ్యము యొక్క విలువను గుర్తించు సామర్థ్యమును కలిగియున్నాడు. అయితే అతడు ఇటువంటి జీవితము కొరకై చురుకుగా వెదకుచుండక పోవచ్చును, గాని దానిని గూర్చి అతనికి తెలియును. అతడు గతంలో జీవితమునందలి ఉన్నతమైన స్థాయిలను వెదకి యుండవచ్చును. బహుశా, అతడు తన లక్ష్యములను తృప్తిపరచు రాజ్యమును వెదకుట మానివేసెను. ఈ రెండు సందర్భములలోను, దేవుని రాజ్యమును కనుగొనినప్పుడు ఒక్కసారిగా అతడు గొప్ప విలువగల ఒక దానిని కనుగొనెనని అతనికి తెలియును. ఉపమానము ప్రకారము, అతడు ఇటువంటి విలువగల ధనమును దాచిపెట్టిన పొలమును కొనుటకు అతనికి కలిగినదంతయు అమ్మివేసెను.

> *పరలోకరాజ్యము, పొలములో దాచబడిన ధనమును పోలియున్నది, ఒక మనుష్యుడు దాని కనుగొని దాచిపెట్టి, అది దొరికిన సంతోషముతో వెళ్లి, తనకు కలిగినదంతయు అమ్మి ఆ పొలమును కొనును.*
> *మత్తయి 13:44*

మన పాఠ్యాంశమునందున్న ఈ రెండు ఉపమానములయందలి వ్యత్యాసము రెండు పదములలో వుండవచ్చును, అవి రెండు పదములు, కనుగొనుట మరియు వెదకుట. ముందు చెప్పిన ఉపమానమునందలి వ్యక్తి దాచబడిన ధనమును కనుగొనెను. ఇది అకస్మాత్తుగా కనుగొనబడిన దానిని గూర్చి తెలియ జేయుచుండి నట్లయిన, అప్పుడు మనము ఖచ్చితముగా వ్యత్యాసమును కలిగియుందుము. ఎందు చేతననగా రెండవ వ్యక్తి మంచి ముత్యముల కొరకు వెదకుచుండెను. ఈ రెండు ఉపమానముల మధ్య వ్యత్యాసమున్న లేకపోయినా దేవుని రాజ్యము యొక్క విలువను తెలిసికొనుటకు మనలను ప్రేరేపించు సమాచారమును వాటియందు మనము కలిగియున్నాము.

మన పాఠము యొక్క లక్ష్యమును సాధించుటకు ఆ మనుష్యుడు "పొలము నందు" కనుగొనిన దానిని మనము ఆలోచింతము. అతడు యేసుక్రీస్తుచే మరియు అపొస్తలులచే

ప్రకటింపడినట్లుగా దేవుని రాజ్యమును కనుగొనెను. అతడు దేనిని కనుగొనెనో ఈ క్రింద పేర్కొనబడెను. నీతి దండము చేతబట్టుకొని దేవుని కుడి పార్శ్వమున ఆసీనుడైయున్న రాజు వున్న దేశమునకు వెళ్ళుటను నీవు ఊహించుకో గలవా? (అపొ. కార్య. 2:33; హెబ్రీ. 1:8,9). ఇటువంటి ఊహాజనితమైనదేశమునందు దేవునితో రాజ్య పౌరుల యొక్క సంబంధములు తండ్రి, కుమారులు మరియు కుమార్తెల సంబంధమైయున్నది (2కొరింథీ. 6:16,18). కాలము నిలచియున్నంత వరకు యే ఇతర అధికారము యేసుక్రీస్తును రాజుగా పడద్రోయునను భయము లేదు (ఎఫెసీ. 1:20,21). ఆయన ఆ పౌరుల కొరకై ప్రారంభించిన సమస్త కార్యములను సంపూర్తి చేయగల సమర్థుడైయున్నాడు. మనము ఈ రాజ్యము యొక్క రాజును ప్రతివారు విశ్వసించుచుండుటను కనుగొందుము, ఎందుచేతననగా ఆయన వారి కొరకు మరణించెను, అందునుబట్టి వారు ఆయన రాజ్యము యొక్క పౌరులైరి (రోమా 5:8; కొలొస్స. 1:13). ఇంత క్రితమే ఈ రాజ్యమునందలి సమస్త ప్రజల యొక్క గత పాపములు దేవుడు వారిని కనిన సమయమందే ఆయన దృష్టిలో క్షమించబడెను (యోహాను 3:3-6; అపొ. కార్య. 2:38, 3:19). ఫలితముగా, రాజ్య పౌరుల మనస్సాక్షి వారు తమ బాల్యదినములయందు వున్నట్టుగా శుద్ధిచేయబడెను (హెబ్రీ. 9:14). వాస్తవమునకు, వారు పరిశుద్ధులుగా తెలియపరచబడు చున్నారు (1 కొరింథీ. 1:2).

ఈ రాజ్యమును గూర్చిన మరొక అసాధారణమైన విషయము ఏమిటనగా రాజు తన ప్రజల కొరకై ప్రధాన యాజకుడిగా పని చేయుచుండుట. ఆయన సర్వశక్తి మంతుడైన దేవుని సన్నిధానము లోనికి "24 గంటలు" వెళ్లును మరియు వారియొక్క అజ్ఞానము మరియు బలహీనతలను బట్టి తప్పుచేసినప్పుడు వారి పక్షముగా విజ్ఞాపనము చేయును (హెబ్రీ. 4:14-16). ఆయన ప్రజలపట్ల కనికరము చూపును. ఎందు చేతననగా ఆయన వారి స్థానములో ఒకసారి యుండెను గనుక (హెబ్రీ. 2:14-18). వారు నీతిని సాధించుట కొరకై ఒక పద్ధతిని కలిగియున్నారు, అది పూర్తిగా ప్రత్యేకమై యున్నది. ఇటువంటి రాజ్యము వేరొకటిలేదు. ఈ రాజ్య పౌరులు విశ్వాసముచే నడతురు మరియు వీరు నీతిమంతులుగా లెక్కించబడుదురు (ఫిలిప్పీ. 3:9). ఎవ్వరు తమ పాపముల బలహీనతను బట్టి మరియు అజ్ఞానమును బట్టి బాధపడ నవసరము లేదు. ఎందుచేతననగా దేవుడు విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట అను కృపను వారికి అనుగ్రహించెను (రోమా 3:21-26). ఇది సాధ్యపడును, ఎందు చేతననగా సిలువలో వారి రాజు/యాజకుడు అయిన యేసు కార్చిన రక్తము కరుణా పీఠముగా లేదా పాపపరిహార్థబలిగా పని చేయుటను కొన సాగించుచున్నది (1 యోహాను 2:1,2). ఉద్దేశ పూర్వకంగా పాపము చేసిన సభ్యులు కూడా వారు ఒప్పుకొనుటకు అంగీకరించి, మారుమనస్సునొంది మరియు క్షమాపణ కొరకై అడిగిన వారి యొక్క సమస్త పాపములు క్షమించబడును (హెబ్రీ. 8:1-3; అపొ. కార్య. 8:22).

ఈ రాజ్యమునందలి కార్యక్రమము ప్రతి ఒక్క రాజ్య పౌరుడు రాజు యొక్క వ్యక్తిత్వమును, శీలమును వృద్ధి చేసుకొనుట కొరకైయున్నది (రోమా 8:29). ఈలాగు వారు చేయునట్లు సహాయము చేయుటకు రాజులాంటి ఒక వ్యక్తి వారి మధ్య నివసించుటకు మరియు వారికి సహాయము చేయుటకు వచ్చెను (రోమా 8:5-9). ఆయనే పరిశుద్ధాత్ముడైయున్నాడు (1 కొరింథీ. 6:19; 2 కొరింథీ. 3:3). ఆ రాజ్యపౌరులు తమ కొరకైన స్వ నియమాలను వ్రాసుకొనవసరములేదు. వారికి అన్ని కాలములలో అందరి ప్రజల కొరకు పని చేసిన జీవ నియమము ఇయ్యబడెను (యోహాను 1:4; రోమా 8:2). ఆ చట్టము ప్రతి రాజ్య పౌరుని యొక్క అంతరంగ పురుషుడు ఎట్లు అభివృద్ధి చెందునో వివరించును. అది ఎట్లు అంతరంగమున వున్న వ్యక్తి నిర్మించ బడెనో మరియు ఎట్లు ఆనందమును సాధించవలెనో వివరించెను. అవి బైబిలు అని తెలియబడుచున్న గ్రంథమునందు వ్రాయబడెను. ఆ గ్రంథము పరిశుద్ధాత్మచే ప్రేరేపించబడి వ్రాయబడెను (1 కొరింథీ. 2:12,13; 2 తిమోతి 3:16,17).

ఈ "రాజ్యము" యొక్క మరొక ప్రత్యేకమైన లక్షణము, రాజ్యపౌరుల మధ్యగల సంబంధమై యున్నది. వారు "ఒకరికొకరు అవయవాలై"యున్నారు (రోమా 12:5). ఈ రీతిగా, రాజుయొక్క శరీరముగా రూపొందిరి మరియు సమన్వయము కలిగి పని చేసిరి (ఎఫెసీ. 1:22,23). వారు తమ్మును తాము క్రీస్తు సంఘముగా గుర్తించుకొనిరి. ఎందుచేతననగా ఆయన వారికి శిరస్సు మరియు ఆయన వారిని సాతాను రాజ్యము నుండి బైటకు పిలచెను (రోమా 16:16; అపొ. కార్య. 26:18). ఈ రెండుఉపమానముల యందు వున్న ఇద్దరు వ్యక్తులు కనుగొనిన రాజ్యము ఇదైయున్నది. అది ఈ లోకము నందలి భౌగోళిక భూభాగము కలిగిన దేశము కాకపోయినప్పటికి,"అది ఊహాజనితమైన రాజ్యము" కాదు. అది దేవుని రాజ్యమై యున్నది. దాని ప్రభుత్వము "క్రీస్తునందు" అని పిలువబడు ఆత్మీయ పరిధినందున్నది (ఎఫెసీ. 2:6) అదిఖచ్చితంగా వాస్తవమై యున్నది.

మొదటి ఉపమానమునందు వున్న వ్యక్తి ఇటువంటి దానినొకదానిని గూర్చి ఎదురు చూచుచుండెనో లేదో తెలియుటలేదు కానీ అది గొప్ప విలువచేయునని అతడు వెనువెంటనే యెరిగెను. రెండవ ఉపమానమునందలి వ్యక్తి ముత్యముల వర్తకునిగా వర్ణించబడెను. అతడు ముత్యములపట్ల అభిలాష గల వ్యక్తి. అతడు కేవలము మంచి ముత్యములపై ఆసక్తి కలిగియుండెను. ఒకరోజు, ముత్యముల కొరకైన తన పరిశోధనంతటిలో అతడు విలువైనదిగా పరిగణించిన ఒక ముత్యమును అతడు కనుగొనెను.

ఈ వ్యక్తి, మొదటి వ్యక్తి కనుగొనిన అదే రాజ్యమును కనుగొనెను. అతడు ఒక దానిని గూర్చి ఎదురుచూచుచుండినప్పటి నుండి, మొదటి ఉపమానము కంటే ఎక్కువగా ఈ ఉపమానము నుండి మన పాఠమును కొద్దిగా ముందుకు తీసుకొని వెళ్లవచ్చును. ఈ వ్యక్తికి తన ముత్యములు తెలియును. అందుచేత, జీవితమును గూర్చి కొద్దిగా తెలిసిన మరియు తన గతమునంతటిని శ్రేష్టమైన జీవితము కొరకై వెచ్చించిన ఒక వ్యక్తిని అతడు సూచించును. అతడు దేవుని రాజ్యమును కనుగొని నప్పుడు మొదటివ్యక్తి చూచిన సమస్త సౌందర్యమును అతడు చూడగలిగెను. వాస్త వానికి, అంతకంటే ఎక్కువగా దాని యొక్క విలువను అతడు గుర్తించగలిగెను. అయితే, అతడు ఎన్నో సంవత్సరముల నుండి వెదకుచుండిన ఉన్నత స్థితి గల జీవితమునకు హెచ్చించు మార్గమును ఈ రాజ్యమునందు అతడు చూచెను.

కొంత మంది ప్రజలు శాస్త్ర సాంకేతిక రంగములో మరియు ఉన్నత నైతిక విలువల యందు తమ్మును తాము శిక్షణ యిచ్చుకొనుటచే ఈ లోకము నందు ఉన్నతమైన జీవితమును వెదకుదురు. ఎక్కడ ప్రజలు మంచి ముత్యమువలె నుందురో ఆ ప్రదేశమును తమ దేశముగా చేసుకొన ప్రయత్నింతురు. ఈ వ్యక్తి అటు వంటివాడై యుండవచ్చును. అయితే, సంపూర్ణమైన రాజ్యమును అతడు కనుగొనలేదు. ఎందుచేతననగా అతడు ఇంకను వెదకుచున్నాడు. అతడు దేవుని రాజ్యమును కనుగొని నప్పుడు అతడు కలలుగన్న శిఖరాలకు అది అతనిని హెచ్చించును. తను కలిగివున్న ఇతరమైనవి విలువైనవే గాని, దేనినైతే అతడు సాధించుటకు ఆశ పడెనో దానిని అవి అతనికి అందించలేవని అతనికి తెలుసును. అవి "మహిమ, ఘనత మరియు అక్షయత" (రోమా 2:7).

ఇంతకుముందు మనము మాట్లాడుకొనిన రాజ్యము యొక్క ఆశీర్వాదములను ఈవ్యక్తి చూచెను, అలాగే, ఈ ఆశీర్వాదముల ఫలితముగా వృద్ధిచెందగలుగు జీవితమును కూడా అతడు చూచెను. రాజ్యమునందున్న ఆశీర్వాదములనుబట్టి కోపమును, ఆగ్రహమును, దుష్టత్వమును, దూషణను, నోట బూతులును విసర్జించుట ఎట్లు సాధ్యపడునో అతడు చూచెను. అతడు పూర్తిగా తన ప్రాచీన స్వభావమును పరిత్యజించగలిగెను (కొలొస్స. 3:8,9). పరిశుద్ధాత్మచే నడిపించబడుచున్న ఆయన యొక్క పవిత్రపరచు కార్యక్రమము మరియు యేసు యొక్క ఆశీర్వాదములు అతడు రాజుతో/యాజకునితో తననుతాను నూతనపరచు కొనగలిగెను (ఎఫెసీ. 3:14-19; 4:20-24; 2 థెస్స. 2:13). యేసు అతనిని పాలించుటకు ముందే దేవుని రాజ్యము యొక్క ఆశీర్వాదముల అవసరతయున్నదని అతడు యెరుగును. అయితే, అతని జీవితమును యేసు పరిపాలించినట్లయితే అతడు, తనను సృజించిన వాని స్వరూ పము నందు నూతన స్వభావము ధరించు కొనగలడని కూడా అతడెరుగును.

బైబిలు గ్రంథమునందు వ్రాయబడిన ఆజ్ఞలను గైకొనుట ద్వారా పరిశుద్ధాత్మను అతడు వెంబడించినప్పుడు, అతడు జాలిగలమనస్సును, దయాళుత్వమును, వినయ మును, సాత్వికమును, దీర్ఘశాంతమును ఎలా ధరించుకొనగలడో అతడు చూచెను (కొలొస్స. 3:10,11). రాజ్య పౌరులు అందరు ఒకరి భారములు ఒకరు వహించుచు, రాజు వారిని క్షమించిన ప్రకారము ఒకరిని ఒకరు క్షమించుకొను రాజ్యము నందు అతడు వుండునని అతడు యెరుగును.

ఈ సంగతులన్నిటికి మించి ఇప్పుడు జీవితము యొక్క విలువను గుర్తించిన ఈ వ్యక్తి అతడు ఎట్లు ప్రేమను ధరించుకొనగలడో చూడగలిగెను. ఇది అనేకులు యెరిగినటువంటి విధమైన ప్రేమ కాదు. ఈ విధమైన ప్రేమ క్రొత్తనిబంధన గ్రంథము యొక్క మూలభాషలో "అగాపె" (agape) అని పిలువబడెను. అతడు అంతిమంగా తన శత్రువులను కూడా ప్రేమించగలిగి యుండు టను కూడా అతడు చూడగలిగెను. ఫలితముగా, ఒక గుంపుగానున్న ప్రజలలో ఇది పరిపూర్ణమైన ప్రేమ బంధమైయున్నది. క్రీస్తు యొక్క సమాధానము వారియొక్క హృదయములలో ఏలనిచ్చు ప్రజలు ఉన్న రాజ్యమును అతడు చూడగలిగెను (కొలొస్స. 3:12-15). ఈ సమాధానము అతడు పరిగణించిన సంస్థలు మరియు రాజ్యముల యొక్క లక్ష్యములను మార్చెను. ఫలితంగా, ఆయన కాలమునందు సుందరమైన మంచి రాజ్యములను కొన్నింటిని ఆయన ఆలోచించెను, కాని ఇటువంటి దానినేదియు అతడు కనుగొనలేదు.

దేవుని రాజ్యము నిజముగా గొప్పధనము పెట్టి కొనదగు ముత్యమైయున్నది. అది అనేక ఆశీర్వాదములను అనుగ్రహించును కాని ఒంటిగా నున్న ఆశీర్వాదములు యొక్క ప్రయోజనము శూన్యము. ఉన్నతమైన జీవితము కొరకైన మన కోరికను ఎట్లు ఈ ఆశీర్వాదములు తృప్తిపరచగలవో మనము చూడవలెను. అయితే,ఉన్నతమైన జీవితము కొరకు మనము ఆశపడకపోయినట్లయిన, అప్పుడు మనము దేవుని రాజ్యముపై తక్కువ విలువ నుంతుము.

దేవుని రాజ్యమును యాదృచ్ఛికముగా లేదా ఉత్సాహముగా వెదకుటను కను గొను వ్యక్తి ముఖ్యమైన లక్ష్యముగా భావించు ఇతర సమస్త లక్ష్యములను విడచి పెట్టుటకు సిద్ధముగా నుండవలెను. ఇది మనము మంచి రాజ్యపౌరులుగా నుండ లేమని మరియు మనము జీవించుచున్న ప్రపంచము నందు మెరుగైన ప్రాంతముగా చేయుటకు సహాయము చెయ్యలేమని చెప్పుట కాదు. మనము ఇంకను కళలను(arts) వెదుకవచ్చును కాని మన యొక్క సహజ కోరికలను సంపూర్ణముగా తృప్తిపరచుకొనుట కొరకై ఈ కళలను మనము ఇక ఎంత మాత్రమును వెదుకరాదు.

యేసుక్రీస్తు లాగున మనలను వృద్ధి పరచుకొనుటకు మరియు సంతోషముగా నుండుటకు రాజ్యము యొక్క ఆశీర్వాదములు మనము కలిగియుండవలెనని మనకు తెలియును.

సృష్టించబడిన సమస్త కృత్యములు గతించిపోయినప్పుడు కేవలము నిలచియుండునది దేవుని రాజ్యము మాత్రమేయని మనము గుర్తించవలెను (హెబ్రీ. 12:28). ఈ వెలుగులో దేవుని రాజ్యమును మనము చూచినప్పుడు దాని పట్ల మన విలువ దినదినము పెరుగును.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. ఎట్లు ఒక దేశ పౌరుడు తన దేశమునకు ఒక విలువ కట్టును?
2. ఎందుకు కొంత మంది పౌరులు తమ దేశమునకు ఇతర దేశముల కంటే ఎక్కువ విలువనిత్తురు?
3. ఎందుకు కొంత మంది ప్రజలు దేవుని రాజ్యము విలువలేనిదిగా పరిగణింతురు?
4. మన పాఠము యొక్క అంశమునందలి రెండు ఉపమానములు వేరువేరుగా ఎలా కనిపించుచున్నవి?
5. ప్రజలు దేవుని రాజ్యమును కనుగొనినప్పుడు, వారేమి కనుగొందురు?
6. ముత్యముల వర్తకుడు రాజ్యమును కనుగొనినప్పుడు, జీవితములో తన లక్ష్యములకు సంబంధించి ఎటువంటి యోచనను అతడు చేయగలిగెను?
7. ఎట్లు కొంత మంది ప్రజలు ఈ లోకమునందు ఉన్నతమైన జీవితమును సాధించుటకు ప్రయత్నింతురు?
8. దేవుని రాజ్యమునకు సంబంధించిన ఎటువంటి వైఖరులు మన వ్యక్తిత్వములకు సంబంధించి విసర్జించుటకు మరియు ధరించుకొనుటకు సహాయముచేయును?
9. ఒకవ్యక్తి దేవుని రాజ్యమును కనుగొనినప్పుడు, అతడు లేదా ఆమె తమ పూర్వ లక్ష్యములను యేమి చేయవలెను?
10. నీ జీవితములో ఈ సమయానికి దేవుని రాజ్యమునకు ఎంత వెలకట్టు స్థాయికి నీవు వచ్చియున్నావు?